

# సూర్య

మేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## తెలంగాణ ఆత్మ గౌరవం..

# వారసత్వ సంపదకు ప్రతీక బతుకమ్మ



- పిల్లలమర్రిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి
- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** తెలంగాణ ఆత్మగౌరవం, వారసత్వ సంపద, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు తీరొక్క పూలతో తొమ్మిది రోజులపాటు పూజలందుకొనే బతుకమ్మ దీవెనలతో రాష్ట్రంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేలా, తెలంగాణ సుభిక్షంగా ఉండేలా గౌరమ్మ తల్లి ఆశీర్వదించాలని ఆయన కోరారు. సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ నగరంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పిల్లలమర్రిలో నిర్వహించిన రెండవ రోజు అటుకుల బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకకు హాజరై మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలు చారిత్రాత్మక ప్రదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా జరుపుకుం టున్నామన్నారు. బతుకమ్మ అంటేనేతెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యమస్ఫూర్తి, మహిళా శక్తి అని ఆయన చెప్పారు. బతుకమ్మ మనసంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని, మహిళలను సంఘటితం చేస్తుందన్నారు. బతుకమ్మ-నవరాత్రుల పూజలు ఫలించి, ప్రజలందరి కోరికలు తీరాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, మహిళా శక్తి క్యాంటీన్ లు, అంతే కాకుండా సోలార్ పవర్ ప్లాంట్ లను సైతం మహిళలకు అప్పగిస్తున్నామన్నారు. వేలాదిగా తరలివచ్చిన





మిగతా 2లో

## సెప్టెంబర్ చివరినాటికి

# భూసేకరణ పనులు పూర్తి చేయాలి

### - కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని జాతీయ రహదారుల విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు కు అవసరమైన భూసేకరణ పనులు సెప్టెంబర్ నెల చివరి నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి జాతీయ రహదారి విస్తరణ, భూసేకరణ, సమస్యల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ చుట్టూ ఏర్పాటు చేయనున్న రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్, హైదరాబాద్ శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్, హైదరాబాద్ మంచిర్యాల జాతీయ రహదారి, హైదరాబాద్ నాగపూర్, హైదరాబాద్ విజయవాడ 6 వరుసల జాతీయ రహదారి, హైదరాబాద్ మన్నెగూడ జాతీయ రహదారిపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో జాతీయ రహదారులను విస్తరించి తద్వారా ఇండస్ట్రియల్ పార్క్, లాజిస్టిక్ పార్క్, డ్రై పోర్ట్ వంటివి అభివృద్ధి చేయడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూసేకరణ, భూసేకరణ కొరకు ఆయా జిల్లాల్లో ఉన్న సమస్యలను అడిగి తీసుకున్నారు. భూసేకరణ పనులు వేగవంతం చేయాలని, దసరా పండుగ వరకు భూసేకరణ పనులు పూర్తి చేసి భూమి అప్పగించే విధంగా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విడియో కాన్ఫరెన్స్ లో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ శాఖ అధికారి ఇంచార్జి కె.ఎ.వి.ఎస్. ప్రసాద్ రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# క్రాప్ బుకింగ్‌ను వంద శాతం పూర్తి చేయాలి

- పత్తి కొనుగోళ్లకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలో క్రాప్ బుకింగ్‌ను వంద శాతం పూర్తి చేసి, పత్తి కొనుగోళ్లకు సంబంధించి కొత్తగా ప్రవేశపెట్టిన కపాస్‌కిసాన్ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లాకలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారివద్దగల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్ శాఖల అధికారుల సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసారిపత్తి కొనుగోళ్లకు సంబంధించి సీసీఐ తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ ఏఈవోలదే అన్నారామె. కొత్త యాప్ విధానాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని కలెక్టర్ తెలిపారు. గతంలో మిల్లర్లు ఎల్ 1, ఎల్ 2 ప్రకారం పత్తిని కొనుగోలు చేసే వారని, ఈ సారి ఆ విధానాన్ని రద్దు చేసి అన్ని మిల్లులలో పత్తి కొనుగోలు చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని కలెక్టర్ చెప్పారు. ఈ సారి కౌలు రైతులు కూడా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. అయితే కపాస్ కిసాన్ యాప్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకుంటే వారం రోజులలోపు ఎప్పుడైనా పత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవచ్చని ఆమె తెలిపారు. జిల్లాలో గతేడాది పత్తిసాగు, ఈసారిసాగు వివరాలు, అలాగే వరిసాగు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ ఫాం సాగు పై విస్తృత ప్రచారం అవసరం జిల్లాలో ఆయిల్ ఫాం సాగు గురించి రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం పెంచేలా వ్యవసాయ,హార్టికల్చర్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫాం సాగును పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు జరుగుతున్న మక్తల్, మరికల్, మాగనూరు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
23 సెప్టెంబర్ 2025

## ఎంబిబిఎస్ సీట్లు సంపాదించిన ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి

### - హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముజీబ్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ధన్వాడలో 2021 – 23 విద్యా సంవత్సరంలో బైపీసీ తెలుగు మీడియం విద్యార్థి ఎన్ మహేష్ తండ్రి రామాంజనేయులు సురభి కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సిద్దిపేట లో ఎంబీబీఎస్ లోసీటు పొందడం జరిగింది. కళాశాల ప్రధానాచార్యులు మరియు సిబ్బంది విద్యార్థి మహేష్ ను సన్మానించడం జరిగింది. విద్యార్థి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రధాన ఆచార్యులు ఆకాంక్షించారు.

## 11వ రోజుకు చేరుకున్న డైలీ వెజ్ వర్కర్ల నిరవధిక సమ్మె



**అచ్చంపేట మేజర్ న్యూస్:** డైలీ వేజ్ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది ఏడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ. కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ లో పనిచేసే వాళ్లకు సంవత్సరాల వరకు జీతాలు వేయకపోతే వాళ్ల కుటుంబాలు ఎట్లా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మంత్రివర్యులు జేఏసీ నాయకులను చర్చలు గురించి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, నాయకులు భరత్, జిల్లా అధ్యక్షులు పర్వతాలు, అంజమ్మ, పద్మ, బాలుమణి, చిట్టెమ్మ, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ సంపదకు ప్రతీక బతుకమ్మ

(మొదటిపేజీ తరువాయి)

అక్కాచెల్లెళ్ళు సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పూలను పూజించే పండుగ, ప్రకృతిని ఆరాధించే, మహిళలు ఐక్యంగా నిర్వహించుకునే పండుగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ 9 రోజుల పాటు చారిత్రక,పర్యాటక ప్రదేశాల్లో వివిధ జిల్లాలో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా పిల్లల మర్రి పర్యాటక కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగ చెడుపైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆమె అభివర్ణించారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,మెడికల్ కలశాల, పబ్లిక్ హెల్త్, పశు సంవర్ధకశాఖ, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, డి.ఆర్.డి.ఓ ,మున్సిపల్ శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి కార్యాలయం శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు బతుకమ్మవేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిమహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు లయబద్దంగా బతుకమ్మ ఆడుతూ మహిళలను ఉత్సాహ పరిచారు. మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అనితా మధుసూదన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి,వినోద్ కుమార్ ,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా పర్యాటక అధికారి, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, పురావస్తు శాఖ ఏ.డి.నాగ లక్ష్మి, అదనపు పి.డి.శారద తదితరులు పాల్గొన్నారు

## క్రాప్ బుకింగ్‌ను వంద శాతం పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ వరి, పత్తి సాగు, దిగుబడి, కపాస్ కిసాన్ యాప్, క్రాప్ బుకింగ్ గురించి క్లుప్తంగా వివరించారు. డీఎస్పీ నల్లపు లింగయ్య పత్తి కొనుగోళ్ల విషయంలో గతేదాది జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకునేలా సంబంధిత ఎస్.ఐలకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.నారాయణపేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, సీపీ వో యోగానంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలమణి, ఆర్టీవో మేఘా గాంధీ, డీ ఎస్ వో బాల్ రాజ్, సీసీఐ స్టేట్ జనరల్ మేనేజర్ ప్రజక్తా, సీసీఐ అధికారులు, జిల్లాలోని అన్ని మండలాల ఏవోలు, ఏఈవో లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫర్నిచర్ వితరణ



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సివి రామన్ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి డబుల్ డిస్క్ బెంచీలు, టేబుల్స్, స్టూల్స్ మరియు పుస్తకాలను సమకూర్చినట్లు, అలాగే మక్తల్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త స్టార్ కిరణం అధినేత నూర్ పాషా వారి తండ్రి మమ్మద్ సాబ్ జ్ఞాపకార్థం రెండు బీరువాలు సమకూర్చినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని కళాశాలకు ఆహ్వానించి శాలువాతో సత్కరించి వారికి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి, నూర్ పాషా మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిచంద్ర, జహంగీర్, రమేష్, మహేష్, రాజేశ్వరి, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

### - డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య




**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవఅధికార సంస్థజిల్లా కార్యదర్శి వి.రజని ఆదేశాలనుసారం సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న డేగ నాగిరెడ్డి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వెహికల్‌చట్టం, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శిరీష మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే శరణ్య త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే. అంటూ తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధిస్తే సకల విఘ్నాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణాలు తెలుపుతున్నాయి. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే .దీనిలో భాగంగానే శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా మండలం లోని సింగారం గ్రామంలో శ్రీ బీరప్ప దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11 గంటలకు భక్తమండలి సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ఊరేగింపు చేపట్టారు అనంతరం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో విగ్రహాన్ని ఊరేగింపుగా అమ్మవారిని సింగారం చావిడి ప్రాంతంలో అధిష్టించారు. మధ్యాహ్నం గ్రామ ప్రజలకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్లు కే.నాగిరెడ్డి పి. సిద్ధిరాములు నరసింహులు మణికప్ప గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు..

## జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్ )గా భాధ్యతలు స్వీకరించిన కె. శంకర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అదనపు ఎస్పీల బదిలీలలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా అదనపుగా ఎస్పీ (అడ్మిన్) గా వచ్చిన కె. శంకర్ జిల్లా పోలీస్ కార్యాలయం లో భాద్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐ.పి.ఎస్.ని ఎస్పీ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్‌లో భాగంగా ఊట్కూర్ పీహెచ్‌సీలో ఆరోగ్య శిబిరం



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం 'స్వస్థ నారీ%-%సశక్త పరివార్ అభియాన్'లో భాగంగా నిపుణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక నిపుణ వైద్యులు హాజరై గ్రామీణులకు వైద్య సేవలు అందించారు. ప్రసూతి మరియు గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ అక్షితా రెడ్డి, శిశువైద్య నిపుణుడు డాక్టర్ మహేంద్ర వర్మ రోగులను పరీక్షించారు. మొత్తం 116 మంది రోగులు ఈ శిబిరం ద్వారా వైద్యసేవలు పొందారు. శిబిరం విజయవంతంగా నిర్వహణలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమావత్ సంతోషి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సూపర్వైజర్ నరసింహులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడమే ఈ శిబిర లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## మోడీ జన్మదిన సేవా పక్షంలో భాగంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**మక్తల్ మేజర్‌న్యూస్ :** నరేంద్రమోడీ జన్మదిన కార్యక్రమమును పురస్కరించుకొని సేవా పక్షంలో భాగంగా మండల పరిధిలోని సామనపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి ఆలయమును శుభ్రపర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కుర్మయ్య భాస్కర్, జిల్లా ఉపాధ్యకులు కర్ని స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డి మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి,భీంరెడ్డి, లక్ష్మిపతి, గ్రామంలోని పెద్దలు యుకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**అలంపూర్ మేజర్‌న్యూస్:** దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు జోగులాంబ గద్వాల జిల్లాలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని ఆయా వివిధ రూపాలలో అలంకరించి పూజలు నిర్వహిస్తారు. జిల్లాలోని ఐదవ శక్తిపీఠం అలంపురం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం అలాగే వివిధ ప్రాంతాలలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాలలో మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బీచుపల్లి జమ్మిచేడు దేవాలయాలలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో మొదటి రోజు శ్రీ స్వయంభు లక్ష్మీదేవిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించి అర్చకులు పూజలు నిర్వహించారు.

## యూరియా కోసం రైతులు ధర్నా

**గోపాలపేట మేజర్‌న్యూస్:** సింగిల్ వుండా కార్యాలయం ముందు ఆర్ అండ్ బి రోడ్డు పైన యూరియా కోసం రైతులు ధర్నా నిర్వహించారు గత రెండు రోజులుగా యూరియా లేకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని సోమవారం యూరియా ఇస్తామని చెప్పడంతో రైతులం వచ్చామని ఈరోజు యూరియా ఇవ్వకపోవడంతో రైతులు పెద్ద మొత్తంలో ధర్నా నిర్వహించారు దాదాపు గంట పైన ధర్నా నిర్వహించారు దీంతో వాహనాలు నిలిచిపోయాయి ధర్మాకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు

# రైతుల సంరక్షనే దేశ భవిష్యత్తు

## - ఉచితంగా బోర్ మోటర్ రిమోట్ యంత్రాల పంపిణీ

## - జాతీయ యువజన అధ్యక్షుడు శివ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో రైతులకు ఉచితంగా బోర్ మోటర్ ఆన్ -అఫ్ చేసే అగ్రి రిమోట్ యంత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత శివ కుమార్ మాట్లాడుతూ రైతులు నిత్యం పంటలకు నీరు అందించే సమయంలో స్టార్టర్ బాక్స్ దగ్గరికి వెళ్లి కరెంటు షాక్, పాము కాటులకు గురై మృతి చెందుతున్నారు, ఈ అగ్రిరిమోట్ యంత్రాల బిగించుకోవడం వలన 2కిమీ వరకు రిమోట్ సహాయంతో మోటర్ ఆన్ ఆఫ్ చేసుకోవొచ్చని దీని వలన రైతు ప్రాణ నష్టాన్ని తగ్గించొచ్చని శివ కుమార్ రైతులకు తెలిపారు. అనంతరం కల్వకుర్తి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువత రైతుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల వెటర్నరీ అసిస్టెంట్ ప్రణిత, సేవా బృందం సభ్యులు హరీష్, రైతులు తదితరులు ఉన్నారు.

# బెల్టు షాపులపై చర్యలు తీసుకోండి

## - ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఉడిత్యాల గ్రామస్తులు

**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ మండల పరిధిలోని గుడిత్యాల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా! ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఇళ్ల మధ్యన అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపు వలన చుట్టు ప్రక్కల ఉన్నఇళ్లవారికి గ్రామస్తులకు తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయని పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు మహిళలు తాగుబోతు వ్యక్తుల వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని బెల్టు షాపు పాఠశాల సమీపంలో ఉండడం వలన విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఎక్కువగా ఉందని ఉదయం 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు బెల్టు షాపులను నిర్వహిస్తున్నారని ? అనుమతులు లేకుండా బార్ లాంటి సిట్టింగులను ? ఏర్పాటు చేసుకొని మందు బాబులకు అడ్డాలుగా మార్చారని తాగిన మైకంలో మహిళలకు విద్యార్థులపై అనుకోరాని సంఘటనలు జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ! తాగుబోతులు చేసే న్యూసెన్స్ వల్ల రోజు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాఠశాల సమీపంతో పాటు ఉడిత్యాల గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇతర బెల్టు షాపులపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నామని ఉడిత్యాల గ్రామస్తులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి!.

# నారాయణపేట జిల్లా పత్తి రైతులు వర్షాలతో కుంగి పోతున్నారు



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా పత్తిరైతులు అధికవర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రారంభంలో పత్తి మొక్కలు మంచి దిగుబడి ఇస్తాయని రైతులు ఆశించినప్పటికీ, వరుస వర్షాల కారణంగా మొగ్గలు, పిందెలు పూర్తిగా రాలిపోయాయి. ప్రస్తుతం ఒక్కో మొక్కకు 10 నుండి 15కాయలు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిలో కూడా వర్షాల వలన పత్తి నల్లబడటం, గింజలు మొలకెత్తడం వల్ల రైతులు నష్టపోతున్నారు. జిల్లా జలసాధన సమితి కో-కన్వీనర్ హెచ్. నర్సింహా మాట్లాడుతూ, ఒక్కో ఎకరాకు రైతులు రూ.50,000 వరకు పెట్టుబడి పెట్టారని, అయితే అధిక వర్షాల కారణంగా పెట్టుబడికి తగిన రాబడి కూడా రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల కొరత కారణంగా ఒక్క రోజు కూలీకి రూ.700%-%1000 వరకు చెల్లించాల్సి వస్తోందని, రవాణా కోసం రూ.2500%-%3000 అదనంగా ఖర్చవుతోందని వివరించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎకరాకు రూ.25,000 వరకు నష్టపరిహారం మంజూరు చేయాలని, రంగు మారిన పత్తిని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మారుతి, రాము, ఆశప్ప, హన్మంతు, విష్ణు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలు లేక ఇండ్లలోకి వస్తున్న వర్షపునీరు

## - నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయం అయింది






**రాజోలి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కె శశి కుమార్ మాట్లాడుతూ ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం కేంద్రంలో కొత్త రాజోలిలో గ్రామంలో వరదలు వచ్చి 16 సంవత్సరాలు అవుతున్న కొత్త రాజోలిలో పునరావాస గృహాలలోని సుమారు 6000 జనాభా నివసిస్తున్న ఎలాంటి అభివృద్ధి నోచుకోవడం లేదు చిన్న తేలికపాటి వర్షాలకే ఇండ్లలోకి వర్షపు నీళ్లు వస్తున్నాయి గ్రామంలో ప్రతి కాలనీలు జలమయం అయినవి రోడ్స్ డ్రైనేజీలు లేనందున ప్రతి కాలనీలో చేనేత కార్మికుల మగ్గం గుంతలోకి వర్షపు నీరు చేరింది మగ్గం గుంతలలోమోకాలు లోతులో నీల్లు రావడం వలన చేనేత వృత్తి పై ఆధారపడిన తమ కుటుంబాలు ఇతర పనులు చేసుకోలేక ఇబ్బంది పడుతున్నారు ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన వాళ్లు పట్టించుకోవడం లేదు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని ఎన్నో వేదికలలో ఎన్నో సభలలో చెప్పుకుంటుంది కానీ ప్రజా పాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు పల్లె ప్రజల యొక్క జీవనం చాలా ఘోరమైనది చిన్న వర్షం వచ్చినా ప్రతి వీధి జలమయం ఈరోజు ఇక్కడ చూస్తున్న ఇండ్లలో నివాసం ఉంటున్న పిల్లలు పెద్దలు మరియువృద్ధులు సదుపాయాలను అధికారులు పట్టించుకోవాలిఅని కోరుతున్నాం గ్రామాలలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ పరిపాలించిన ఎలాంటి అభివృద్ధి జరగలేదు గ్రామాలను పట్టించుకోక ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి మీరు ప్రతిపాదించిన ఎంఎల్ఏలు 20 సంవత్సరాలుగా గెలుస్తున్నా ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు అల్లంపూర్ ఎమ్మెల్యే ఎన్నో సార్లు రాజోలి మండలానికి వచ్చిన శాంతినగర్ టు రాజోలి రోడ్డు అద్వానంగా ఉంది రాజోలి మండలంలో అనేక గ్రామాలు ఎలాంటి అభివృద్ధికీ నోచుకోకపోవడం స్థానిక సంస్థలు ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ భయపడుతుంది. రాబోయే రోజుల్లో రాజకీయ పార్టీల నాయకుల కి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆశిస్తున్నాం అధికారులు ఎవరు పట్టించుకోకపోతే పునవాసాల గృహాలు నివసిస్తున్న జనాభా మొత్తం కలెక్టరెట్ ముందు ధర్నా చేపడతామని గ్రామ ప్రజలు చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి గారు మండల ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు కార్యదర్శి గణపవీరేష్ తిరుమలేష్ స్థానిక గ్రామ ప్రజలు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ జిఓ 99 రద్దు చేయాలి

## - మాలమహానాడు వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** ఎస్సీవర్గీకరణ ద్వారా మాల మరియు మాల ఉపకులలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఈ వర్గీకరణ ద్వారా మాల, మాల ఉప కులాలకు 22వ రోస్టర్ పాయింట్ కేటాయించడం ద్వారా విద్యా ఉద్యోగ అవకాశాలలో మరియు ఉపాధి అవకాశాలలో మాలలకు తీవ్ర నష్టం జరుగుతుందని మాలమహానాడు వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి వనపర్తి జాయింట్ కలెక్టర్ కిమ్యా నాయక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఆర్టీసీ ఉద్యోగాలలో 1747 పోస్టులలో ఎస్సీలకు 118 పోస్టులు కేటాయించింది. అందులో మాదిగలకు 90 పోస్టులు కేటాయించి మాలలకు కేవలం 28 పోస్టులు మాత్రమే కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. రోస్టర్ పాయింట్లలో 16 రోస్టర్ పాయింట్ కేటాయించకుండా 22వ రోస్టర్ పాయింట్ కేటించడం వలన వేల సంఖ్యలో మాలలు ఉద్యోగాలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే 22వ రోస్టర్ పాయింట్స్ సవరించి 16వపోస్టర్ పాయింట్‌ను మాలలకు కేటాయించాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. అంతవరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వర్గీకరణనే లోప భూయుతంగా ఉందని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం. చేవెళ్ల డిక్లరేషన్ ఎస్సీ రిజర్వేషన్ 15శాతం నుంచి 20 శాతం నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం.

# ప్రమాదంగా మరీనా కంకర రోడ్డు

## - అమ్మాయిపల్లి, బెక్కెం మధ్య కంకర తేలిన రోడ్డు

## - రోడ్డు సరిగ్గలేక ఉపాధ్యాయులు రాలేక ఇబ్బందకి గురవుతున్నారు





**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కంకర తేలిన రోడ్లపై అతి కష్టం మీద ప్రయాణాలు సాగిస్తున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రతీ పల్లెకు రోడ్డు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పల్లె ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని బెక్కెం అమ్మాయిపల్లి, గ్రామాల మధ్యన కంకర తేలిన రోడ్డుతో ప్రయాణం నరకయాతనగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం బెక్కెం నుంచి అమ్మాయిపల్లి మీదుగా వేరే గ్రామాలకు, పట్టణాలకు ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు మొత్తం కంకర తేలడంతో పలుమార్లు ద్విచక్రవాహనదారులు కిందపడి ప్రమాదాలు చోటుచేసుకు న్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును బాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సాయి మందిర్ ప్రారంభోత్సవానికి సీఎంకు ఆహ్వానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో అక్టోబర్ 11వ తేదీన నూతనంగా నిర్మించిన సాయి మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాయి మందిర్ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లోని సీఎంరేవంత్ రెడ్డిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, సాయి మందిర్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పద్మశాలి సేవా సంఘం,మహిళ సంఘం, యువజన సంఘం కుల బాంధవులు పాల్గొని పూజలు నిర్వహించారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు దామ నరేష్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు.సాయంత్రం మహిళామణులచే సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామ నాగరాజు, కొంకతి నరేందర్, సురేందర్, దామ భీమారాయుడు,దామ సత్యన్న, క్యామ శివ, కొంకతి మధు, పులిపాటి రామాంజనేయులు, దామ రామలింగం, దామ శ్రీనివాసులు, కెంచె ఆనందు తదితరులు పాల్గొనీ ఘనంగా పూజలు నిర్వహించారు.

## రాజు నాయక్ తండాలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన



**కోయిల్‌కొండా మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న రాజు నాయక్ తాండలో మొట్టమొదటిసారిగా దుర్గామాతను ప్రతిష్ఠింప చేయడం జరిగిందని గిరిజన నాయకులు రాము నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ కలిసి గ్రామ పెద్దలు యువకుల సహకారంతో దుర్గామాతను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగారాజు నాయక్ తండా గేటు నుండి లంబాడాల వేషధారణతో ఆటల పాటలతో అమ్మవారికి రాజు నాయక్ తండ దేవాలయము దగ్గరకు తెచ్చి బ్రాహ్మణులతో పూజలు చేయించడం జరిగిందని తెలిపారు. తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా పూజలు చేస్తామని తెలిపారు.పూజా కార్యక్రమంలో గిరిజన మహిళలు గిరిజన నాయకులు యువకులు, పాల్గొని పాల్గొని విజయవంతం చేయడానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన తెలియజేశారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.మండలంలోని ఆయా గ్రామాలలో దేవాలయాల ముందు దుర్గామాతలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .మండల కేంద్రంలోని శ్రీమాతా గంగాభవాని ఆలయంలో దుర్గామాతను ప్రతిష్టించి వేద పండితులచే ప్రత్యేక పూజలను నిర్వహించారు. చిన్నచింతకుంట, కురుమూర్తి, లాల్ కోట తదితర గ్రామాలలో దుర్గ మాత ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.అమ్మవారు మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

# డిసిసిబిపై అసత్య ప్రచారం తగదు - పిఏసిఎస్ చైర్మన్ల ఫోరం



**పాలమూరు మేజర్‌న్యూస్:** డిసిసిబి బ్యాంకు ఉన్నతని దెబ్బతీసేలా అసత్య ప్రచారాలు చేయడం తగదని జిల్లా పిఏసిఎస్ చైర్మన్ ల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పోతుల మధుసూదన్ రెడ్డి, పాలెం సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం డిసిసిబి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకు సేవలను విశ్వసించిన ఆర్.బి.ఐ నాబార్డు సంస్థలు మరిన్ని నూతన బ్రాంచీలు ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తున్న సందర్భంలో ఆధారాలు లేని ఆ రూపు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కస్టమర్లకు అబద్ధతకు గురి చేస్తూ బ్యాంకుకు నష్టం కలిగించాలనే దురుద్దేశంతోనే ప్రస్తుత చైర్మన్ ను బాధ్యులు చేసేలా మాట్లాడటం దుర్మార్గం అన్నారు. గత చైర్మన్ 236 కోట్ల రూపాయలు రుణాలు ఇస్తే, ప్రస్తుత చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి ఏడాది కాలంలోనే 312 కోట్ల రూపాయలు రైతులకు అందించారని గుర్తు చేశారు. డిసిసి బ్యాంకు పట్ల ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణ చేయడం మానుకోవాలని సూచించారు. ఐదేళ్ల క్రింద డిసిసిబి కార్యాలయం చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడ పనుల పై విచారణ జరిపి బాధితుల నుండి అవినీతి సొమ్మును రికవరీ చేయించినట్లు గుర్తు చేశారు. నిబంధనల ప్రకారంగానే టెండర్లు పిలిచి ప్రస్తుత అవసరాలకు కనుగుణంగా నూతన ప్రహరి గోడ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కంప్యూటర్లో కొనుగోలు కుంభకోణం, గతంలో 9 మంది పిఏసిఎస్ చైర్మన్ ల నుండి కోటి రూపాయలు వసూలు చేసి మోసం చేసిన గత సీఈవో లక్ష్మయ్య వ్యవహారంపై ప్రస్తుత చైర్మన్కు సంబంధం లేదని తెలిపారు. సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు రంగారెడ్డి భూపాలరావు, వెంకటేష్ గుప్తా, వంశిచందర్ రెడ్డి, భీమ్ రెడ్డి ఉమ్మడి జిల్లా పిఏసిఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

# అందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

## - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామపంచాయతీ సత్రోనిపల్లి తండాలో శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ మహాసంప్రోక్షణ అష్టోత్తర శతకలుశ 108మహా కుంభాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా,ఆయనకు ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,గ్రామ మాజీ సర్పంచ్ రఘు గుప్త,మాజీ ఏఎంసీ చైర్మన్ చందర్ నాయక్,రఘు గౌడ్,పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ వారికి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొల్లూరు గ్రామ ప్రజలందరికీ బంగారు మైసమ్మ పండుగ,శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు అని,ప్రతి గ్రామంలోని ప్రజలందరూ దైవచింతనను అలవర్చుకోవాలని, ప్రతి గ్రామంలో దైవారాధన నిత్య దైవ కైంకర్యాలు నిర్వహించాలని,ఆ అమ్మవారి అనుగ్రహంతో గ్రామాలలో పాడి పంటలు పుష్కలంగా పండి రైతులు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని,గ్రామాలలో దైవారాధన కొనసాగించడం వలన భవిష్యత్ తరాలకు మనఆచార సాంప్రదాయాలను అందించిన వారమవుతామని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ లక్ష్మయ్య,మాజీ సర్పంచులు గోపాల్ గౌడ్, కృష్ణయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, గండు చెన్నయ్య, తాహెర్, కొల్లూరు ఖాజా, బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, డప్పు బాలకిష్టయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుధల చేయాలి : టియుసిఐ డిమాండ్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయనీ, ఈ నెలతో కలిపి మూడు నెలలు అవుతాయని వాటిని వెంటనే విడుధల చేయాలని తెలంగాణా ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( టీయుసిఐ అనుబంధం) నారాయణ పేట్ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము డిమాండ్ చేస్తూ ధన్వాడ మండల ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కి వినతీపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు చాలిచాలని వేతనాలతో కేవలం తొమ్మిది వేల ఐదు వందలకు ఇరవై నాలుగు గంటలు పని చేస్తున్నారు. అవికూడా ప్రతి నెల క్రమం తప్పకుండ రావడం లేదు. ఇలా రాకపోవడం తో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటున్నాయి. రెండు నెలల వేతనాలు రాకపోవడం తో ఈ దసరా పండగకు కార్మికులు పస్తులు ఉండాల్సి వస్తున్నది. మీ అకౌంట్ లో డైరెక్ట్ గా వేతనాలు వేస్తామని కార్మికులతో ఇప్పటి వరుకు మూడు దపాలు ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ లు సేకరించారు. ఇప్పుడు అప్పుడూ అంటూ కార్మికులను ఊరిస్తున్నది ప్రభుత్వం కాని అసలు వేతనాలే ఇవ్వడం లేదు అన్నారు. ఎన్నికల ముందు మీరే దేవుళ్ళు అని ఒంగి ఒంగి మొక్కిన నాయకులు అధికారం లోకి వచ్చిన తరువాత వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇరవై నాలుగు గంటలు రాష్ట్ర పరిశుభ్రత కోసం పని చేసే కార్మికుల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్న వెంటనే రెండు నెలల వేతనాలు ఈ దసరా పండగ సందర్భంగా వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు, కార్మికులు ఉదయ్ భాను, బి. బాలకృష్ణ. ఇమ్రాన్ అహ్మద్, లక్ష్మణ్, సద్దాం, రాజు. ఉసేన్, బాలస్వామి, పి. నర్సిములు. బాను, వెంకట్రాములు. రమేష్. బాలమ్మ. తీర్మాలమ్మ. పల్లవి. నిరంజన్, బి. బాలయ్య. పి. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణికి 5 ఫిర్యాదులు : డిసిఆర్బీ ఎస్పీ ఉమామహేశ్వర రావు

**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రతిసోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 05 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా డిసిఆర్బి డిఎస్పీ, ఇంచార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వర రావుకి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ ఇన్చార్జ్ అదనపు ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిసిఆర్బి డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

## - శ్రీ ధాన్య లక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాతం, అభిషేకాలు,వేద పారాయణం, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, భక్తుల చే పల్లకి సేవ,దంపతలచే సామూహిక కుంకుమార్చన, దేవతలకు నైవేద్యం సమర్పించడం,పెద్ద మంగళహారతి, ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు మొదటి రోజు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉత్సవ కమిటీ, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల దాతల సహకారంతో ఘనంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండల రేవంత్,డి నితిన్, కోశాధికారి లు సంబు తరుణ్,పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు,మహిళలు పాల్గొన్నారు. సాయంత్రం నాదస్వర విన్యాసం, కోలాటాలు, దాండియా తోపాటు మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమాలు ఉంటాయని దేవాలయం చైర్మన్ రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

## - పార్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి సోమవారం అమ్మవారు పార్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటి రోజు ఆలయ అధ్యక్షులు వనం గీత పర్వతాలు, విగ్రహ దాత కోట భాగ్యలక్ష్మి భాస్కర్ దంపతులచే కలశ పూజ, మూలవిరాట్ విగ్రహానికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమార్చన చేశారు, అనంతరం ఆలయ ప్రాంగణంలో బతుకమ్మలు ఆడి. భక్తులు హెూమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వనం పర్వతాలు, ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నర్సింహ, మల్లయ్య,పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, గీత, హైమావతి లు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



**మహబూబ్‌నగర్‌పియు మేజర్‌న్యూస్:** సోమవారము పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనములో ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 6వ సెం పరీక్ష ఫలితాలను పాలమూరు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం పి రమేష్ బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె ప్రవీణ, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అనురాధ రెడ్డి పాల్గొన్నారు.

# మరుగున పడ్డ కళలను వెలికి తీయాలి

**- దసరా ఉత్సవాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత**
**- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**





**పాలమూరు మేజర్‌న్యూస్:** సమాజఅభివృద్ధికి ఉపయోగపడే సాంస్కృతి సాంప్రదాయ కలలు అంతరించిపోతున్నాయని మరుగున పడ్డ కళలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మహబూబ్ నగర్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత అన్నారు. బాలికలు మహిళలపై వేధింపులు, దాడులు, హత్యలు జరగడం బాధాకరమన్నారు. మహిళల అణిచివేత సమాజ మనుగడకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ బాలురాజ్ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన దసరా ఉత్సవాళ్ళో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు ఎక్కడ తక్కువ కాదని, పనిచేస్తున్న కలెక్టర్, ఎస్పీ వంటి ఉన్నతమైన పదవుల్లోనూ మహిళలే ఉన్నారని గుర్తు చేశారు. సమాజంలో సగభాగమైన మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, చదువుతో పాటు, ఆటపాటల్లో ముందు నిలవాలని,






స్వయం నియంత్రణ, ధైర్యంతో ముందుకెళ్లాలని ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు, బాలికలకు సూచించారు. బతుకమ్మ, కోలాటం, జానపద, శాస్త్రీయనృత్యంలో పాల్గొన్న కళాకారులను అభినందించి నిర్వహకులతో కలిసి మెమెంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. ఆడపిల్లను పుట్టనివ్వాలని, చదవనివ్వాలని, బతకానివ్వాలని ఎదగనివ్వాలని తెలియజేస్తూ ధూమ్ డాన్స్ మాస్టర్ అజీమ్, నాట్యాకాడమీ మౌనిక, ఎస్సీ బిసి ప్రభుత్వ వసతి గృహ విద్యార్థినీలు, బోయపల్లి మోతీనగర్ డబల్ బెడ్‌రూమ్ కాలనీ మహిళలు బాలికలు ప్రదర్శించిన కోలాటం, బతుకమ్మ, జానపదరూపాలు ఆకట్టుకున్నాయి. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ కురుమూర్తి సలహాదారులు రామ్మోహన్ ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు జమున, పద్మావతి, పద్మ, కురుమయ్య ప్రశాంత్,ప్రమోద్ పాల్గొన్నారు.

---

# ముగిసిన సేపక్ తక్రా క్రీడా పోటీలు

**- పురుషుల విభాగంలో విన్నర్ గా హైదరాబాద్**
**- బాలికల విభాగంలో విన్నర్ గా నిజామాబాద్**
**- బహుమతులు ప్రధానం చేసిన డిఎస్పి వెంకటేశ్వరరావు**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈనెల 21 న ప్రారంభమైన 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెపక్ తక్రా క్రీడా పోటీలు సోమవారం తో ముగిశాయి. రెండు రోజులపాటు ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ పోటీలకు తెలంగాణలోని గతంలో ఉన్న ఉమ్మడి పది జిల్లాల నుంచి పురుషుల విభాగం నుంచి పది జట్లు బాలికల విభాగం నుంచి 10 జట్లు ఈ పోటీలో పాల్గొన్నట్లు సెపక్తక్రా క్రీడా పోటీల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నిర్వాహకులు బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సెపక్ తక్రా పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు రన్నర్ గా నిలువగా విన్నర్ గా ఆదిలాబాద్ క్రీడాకారులు తమ ప్రతిభను కనపర్చినట్లు నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బాలికల విభాగంలో రన్నర్ గా నిజామాబాద్ బాలికలు మొదటి స్థానం సాధించగా విన్నర్ గా హైదరాబాద్ బాలికల జట్టు నిలిచిందని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో రన్నర్ విన్నర్ గా గెలుపొందిన పురుషులు బాలికల జట్టు కెప్టెన్ లతోపాటు క్రీడాకారులకు ప్రధమ ధృతీయ బహుమతులను వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు , సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సెపక్తక్రా క్రీడా పోటీల నిర్వాహకులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా పోటీలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు తో పాటు సిఐ కృష్ణ, జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్, వెంకట్రాం రెడ్డి, దొంత అశోక్ శెట్టితో పాటు క్రీడాకారులు ప్రేక్షకుల పాల్గొన్నారు.

---

# వైభవంగా రాఘవేంద్ర కాలనీ 2 దేవి శరన్నవరాత్రుల ప్రారంభం

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా సోమవారం నాడు మొదటి రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణ తో పూజ వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. బాల త్రిపుర సుందరి దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. పూజారి జి.శ్రీనివాస్ శర్మ శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య ఇరువెంటి స్వామి అనురాధ ,కటకం వీరాచారి శోభ దంపతులతో గణపతి



పూజతో పాటు అమ్మవారి ప్రత్యేక పూజలు మొదటి రోజు జరిగియాయి. అనంతరం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పణ చేసి ,భక్తులకు వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రదోషకాలంలో సామూహిక కుంకుమార్చన బతుకమ్మ కార్యక్రమాలు ఉంటాయని నేను ఆకులో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాలమూరు శివ, నాని, రఘురాం, శివ, సునీల్ ,శ్యామల, సువర్ణ ,రాధిక యాదమ్మ, నాగమణి, బాలమణి, రామకృష్ణ మహిళలు చిన్నారులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

## పేద మహిళకు 10వేల ఆర్థిక సహాయం చేసిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న పేదలకు చేయూతని చ్చేందుకు తమ ఫౌండేషన్ ఎల్లవేళలా కృషిచేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్‌కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట పట్టణానికి చెందిన సానియా బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తుంది. ఈ విషయాన్ని రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు రాగా, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల చెక్కును సోమ వారం నారాయణపేటలో అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ అనారోగ్యంతో బాధప డుతూ పేదరికం కారణంగా వైద్యం చేయించుకోలేని ఎంతో మందికి ఆర్థిక సహా యం చేసినట్లు తెలిపారు. దీంతోపాటు విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణను పెంపొందించేందుకు తమ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడు తున్న తనకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డికి సమస్య వివరించిన వెంటనే రూ.10వేలను అందజేయడం సంతోషంగా ఉందని బాధితు రాలు తెలిపారు. భవిష్య త్తులో పేదలకు ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలం దించాలని కోరారు. రాజ్ కుమార్ రెడ్డి వెంట విద్యార్థి నాయకులు ఫయాజ్ ఖురేషి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన రెడ్డి, గోపాల్ గౌడ్, నర్సింహ నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, ఎం.సంతోష్, రాజప్ప గౌడ్, అశోక్ బసుదే, జేకే అనిల్, రాజు ఉన్నారు.

## జక్లేర్ బీసీ కాలనీలో డ్రైనేజీ సమస్యలు తీవ్రం

### - వర్షం పడితే కాలువలు పొంగిపొర్లి ఇళ్లలోకి నీరు, దుర్వాసన, రోగాల బారిన ప్రజలు



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండలం రిధిలోని జక్లేర్ గ్రామ బీసీ కాలనీలో డ్రైనేజీ సమస్యలపై సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కారణంగా గ్రామాల్లో పారుదల వ్యవస్థ లేని పరిస్థితుల్లో ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన సోమవారం ప్రకటనలో తెలిపారు. వర్షం కురిసినప్పుడు బీసీ కాలనీలో ని డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లి నీరు ఇళ్లలోకి చేరుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. నిల్వ నీటి కారణంగా దుర్వాసనతో పాటు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని మహేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. కాలువల పక్కగా వెళ్తున్న ప్రజలు దుర్వాసనతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని వివరించారు. గ్రామపంచాయతీలు, గ్రామాలలోని అధికారులు డ్రైనేజీ వ్యవస్థపై తక్షణమే దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త కాలువల నిర్మాణం, ఉన్న మురుగు కాలువలకు పూడిక తీయడం, సరైన పారుదల వ్యవస్థ ఏర్పాట్లు చేయడం అత్యవసరమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు



**గోపాలపేట మేజర్ న్యూస్:** స్వస్థ్ నారి సశక్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే మెడికల్ క్యాంపులను సద్విని యోగం చేసుకోవాలని డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు సోమవారం చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు దాదాపు 44 మంది పిల్లలకు తక్కువ బరువుతో పోషకాహార లోపంతో ఉన్నట్లు గుర్తించి వారికి సరైన మందులు ఇవ్వడం జరిగింది అదేవిధంగా తల్లులకు పోషక ఆహారం గురించి తెలియజేసినట్లు తెలిపారు 24వ రోజు నేత్ర వైద్య శిబిరం 26వ తేదీన జర్నల్ మెడిసిన్ శిబిరం 29 తేదీ ఈరోజు చర్మవ్యాధి ఒకటో తేదీ డెంటల్ వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించబడును అని ఆయన తెలిపారు కావున ఈ యొక్క అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చాంద్ పాషా, సిహెచ్ఓసిద్ధ గౌడ్ సూపర్వైజర్లు సుచిత్ర కౌసల్య వెంకటమ్మ హెచ్ ఏ బాబు భాగ్య పాల్గొన్నారు

## భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జిల్లా విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఎన్‌హెచ్ఈఈ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబాత్రయ క్షేత్రంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా, ఊట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామ ప్రసిద్ధ అంబాత్రయ క్షేత్రంలో సోమవారం నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఉదయం 9 గంటలకు అమ్మవారి పల్లకి ఊరేగింపు వైభవంగా సాగింది. భజంత్రీల స్వరాలు, జిమ్మి నాదాలు, తాళాల గళం మధ్య అమ్మవారి విగ్రహాన్ని గ్రామపు వీధుల గుండా ఆంజనేయ స్వామి దేవాలయానికి తీసుకెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు ఊరేగింపులో భక్తులపై పసుపు బండారు చల్లారు. భక్తులు ఈ కార్యక్రమాన్ని ఉల్లాసంగా జరుపుకున్నారు.ఉత్సవాల తొలి రోజు శతచండీ హోమం, లక్ష కమలార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం శైలపుత్రి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆదిత్య పరాశ్రీ స్వామి మాట్లాడుతూ పసుపు బండారు ఒంటిపై చల్లుకోవడం వల్ల రోగాలు, దరిద్రాలు, దుష్టశక్తులు తొలగిపోతాయని, సంపూర్ణ ఆయురారోగ్యాలు అలాగే సిరి సంపదలు లభిస్తాయని తెలిపారు. అంతకు ముందు భక్తులు దేవి మాలను ధరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపాలేరు

### - బి నరసింహ టీయుసిఐ జిల్లా కార్యదర్శి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కేజీబీవీలలో పనిచేస్తున్న వర్కర్లను, టీచింగ్ ,నాన్ టీచింగ్ స్టాఫ్ మొత్తాన్ని పర్మనెంట్ చేయాలని, వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాటియిటి చట్టాలు అమలు చేయాలని కోరుతూ కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ చలో హైదరాబాద్ ఎస్పిడి కార్యాలయం కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది సమాచారం తెలుసుకున్న పోలీసులు కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ఈ కార్యక్రమానికి వెళ్లకుండా ఫోన్లుచేసి ఆపడం ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు జిల్లా కేంద్రంలో నాయకులను సోమవారం ఉదయం ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి నరసింహ, సరిత లక్ష్మిలను అరెస్టు చేయడం చేసి స్టేషన్ కి తరలించారు . ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (టి యు సి ఐ) జిల్లా కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ 2006లో ప్రారంభమైన కేజీబీవీ పాఠశాలలో నాటిచ్చింగ్ తేజ్ షాప్ మొత్తం మహిళలు చేయని నడపబడుతున్న విద్యార్థినిల విద్యాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పని చేస్తున్న వారికి మాత్రం వాళ్ళ బతుకులు చీకటి కమ్ముకున్నావని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా కేజీబీవీ లో పనిచేస్తున్న సిబ్బంది గురించి మాట్లాడడమే తప్ప ఆచరణలో వాళ్ళ ఉద్యోగ భద్రత కల్పించడం లేదన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలో లేన్నప్పుడు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేస్తున్న హామీ ఇచ్చిండు వెంటనే ఆ హామీని నెరవేర్చలని డిమాండ్ చేస్తున్నాం భవిష్యత్తులో మరింత పోరాటాలు తీవ్రంగా చేయాల్సి వస్తుందని అవసరం వస్తే కేజీబీవీ వ్యవస్థని స్తంభింప చేయవలసివస్తుందని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అన్నారు.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలి



**చారకొండ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలల నుండి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు మాత్రం పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కార్మికులకు ఇన్సురెన్సూ, ఈఎస్ఐఐ. పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈనెల 28 లోపు పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే 29న మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి బాలస్వామి, గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ మండల కార్యదర్శి గెల్వయ్య, ఉపాధ్యక్షులు వెంకటేష్, లక్ష్మయ్య, రవి, లక్ష్మయ్య, కవిత, కృష్ణ, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో నేడు ఆయుష్ మెడికల్ మెగా క్యాంప్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 23 న ధన్వంతరి జయంతి సందర్భంగా పదవ జాతీయ ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఉచిత ఆయుష్ మెడికల్ మెగా హెల్త్ క్యాంప్ ఏరియా ఆసుపత్రి దగ్గర ఉదయం 9 నుంచి 1 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు హరీష్ చక్ర, రఘుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్యాంప్‌లో ప్రజలకు వివిధ రకాల ఆయుష్ వైద్య సేవలు ఉచితంగా అందించబడతాయని ఈ అవకాశాన్ని ప్రజలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్ అందజేత - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలో పని చేస్తున్న హెూమ్ గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డి.జి.పి. కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్‌ను జిల్లా ఎస్పీటి.శ్రీనివాసరావు సోమవారం తన కార్యాలయంలో హెూంగార్డ్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హెూమ్ గార్డ్స్‌కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ %ు% రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడావివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూమ్‌గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్.టి. వెంకటేష్, ఆర్. ఎస్సై. విజయభాస్కర్ మరియు హెూమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రమాణాలు బేరీజు వేసుకోవాలి

### - మాక్ పిటీఎం సమావేశంలో ప్రిన్సిపాల్ భగవేని నర్సింహులు



**కోడేరు, మేజర్ న్యూస్:** విద్యార్థుల ప్రమాణాలు బేరీజు వేసుకోవాలని ప్రిన్సిపల్ భగవేని నరసింహులు అన్నారు. కమిషనర్ ఇంటర్ విద్య తెలంగాణ రాష్ట్రం వారి ఆదేశాల మేరకు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కోడేరు నందు భగవేని నరసింహులు ప్రిన్సిపాల్ అధ్యక్షతన "మాదిరి తల్లి తండ్రుల - టీచర్స్ సమావేశం" (మాక్ పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్) నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల పురోగతి, వారిలోని ప్రతిభాపాటవాలు, బలాలు, బలహీనతలు తల్లిదండ్రుల ముందు చర్చించారు. సెప్టెంబర్ 26 తేదీ న "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్" నిర్వహణకు కావలసిన సన్నాహక సమావేశముగా విద్యార్థులకు, మరియు హాజరైన తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ఇంటర్ విద్యలో జరుగుతున్న సంస్కరణలు, తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకొనుటకై సెప్టెంబర్ 26న కచ్చితంగా విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరుకావాలని ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి పద్మావతమ్మ, శ్రీధర్, వెంకట్ దాస్, రమేష్, ప్రవీణ్, రఫిక్ పాషా, నాగుల్ మీరా, రవి, వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, ఆఫీస్ సబార్డినేట్ బాల నారాయణ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన వాసవి మాత ఉత్సవ విగ్రహ శోభాయాత్ర



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో 55వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహ శోభాయాత్ర కోలాటాలు చెక్కభజనలు సాంప్రదాయ నృత్యాలతో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ శివాలయం నుండి సాయి బాలాజీ సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది శివకుమార్ శోభాయాత్రను ప్రారంభించారు. ప్రధాన రహదారి గుండా కొనసాగిన యాత్ర వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు చేరుకుంది ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి ద్వాజారోహణం గోపూజ గణపతి పూజ తో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు ఉత్తమ కమిటీ సభ్యులు వివిధ ఆర్యవైశ్య సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వలన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం డిమాండ్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భారీ వర్షాలు, అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ూ% పంట పొలాల్లోకి ఒకటి రెండు అడుగుల మేరకు నీరు చేరి మొత్తం జాలుబట్టి పంటలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయని పేర్కొన్నారు. రైతులకు తగిన పంట నష్టపరిహారం ప్రకటించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు కంచె హుస్సేన్, పానుగంటి బాలస్వామి, గిరి, మల్లేష్, కర్ణాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలోని బిజిఆర్ పాఠశాలలో విద్యా శాఖ నిబంధనలు ఉల్లం ఘించి సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహి స్తున్న సమాచారం మేరకు పాఠశాలకు చేరుకున్న ఎబివిపి నాయకులు పాఠశాల యాజమాన్యం తో వాగ్వాదనికి దిగి ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు నరేష్, విజయ్, మధు, రహీం డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెలవుల్లో తరగతులు ఎలా నిర్వహిస్తారని, విద్యాశాఖ నిబంధనలు మీకు వర్తించవా అని వారిని ప్రశ్నించినట్టు తెలిపారు. వెంటనే ఈ ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా పోరాడుతామని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ప్రశాంతత అవసరమని ఇలా పండగ వాతావరణం లో పాటలు చెప్పడం వల్ల విద్యార్థులపై దీర్ఘకాలిక ప్రభావం ఉంటుందని కాబట్టి వారి మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని విద్య హక్కు చట్టాన్ని అనుసరించాలని అన్నారు.

## హైమాస్ట్ లైట్లకు భూమి పూజ చేసిన మునిసిపల్ కమిషనర్ సీహెచ్ సైదులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో క్రొత్త బస్టాండ్ దగ్గర హైమాస్ట్ లైట్ల ఏర్పాటు చేయుటకు నేడు మునిసిపల్ కమిషనర్ సీహెచ్ సైదులు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ వ ూ ట్ల ా డ ు త ూ మునిసిపల్ జనరల్ ఫండ్ నుండి రూ ఐదు లక్షలతో క్రొత్త బస్టాండ్ ముందు ఒకటి, అంబెద్కర్ చౌక్ దగ్గర నూతనంగా నిర్మించిన బ్రిడ్జి కి రెండు వైపులా అనగా కొత్త బస్టాండ్ వైపు ఒకటి , రెండవది అంబెద్కర్ చౌక్ వైపు ఒకటి మొత్తం మూడు హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇట్టి హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసేందుకు పిల్లర్లను నిర్మించి అతి త్వరలో లైట్లను ఏర్పాటు చేసి వెలిగిస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ (టెక్నికల్ ఆఫీసర్) శ్రీ రాజశేఖర్ , టిపిబిఓ సాత్విక్ , కాంట్రాక్టర్ మాధన్న , నాగరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి వికారాబాద్ జిల్లా జీఎస్టీ ప్రచార కమిటీ కన్వీనర్‌గా వెన్న ఈశ్వరప్ప నియామకం



**గండీడ్ మేజర్‌న్యూస్:** బిజెపి వికారాబాద్ జిల్లా జిఎస్టి ప్రచార కమిటీ కన్వీనర్‌గా రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్.వెన్న ఈశ్వరప్ప ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలపై పన్నుభారం తగ్గించడానికి కొత్త సంస్కరణలు తీసుకువచ్చి జీఎస్టీ రేట్లు తగ్గించారు. ఈనెల 22 నుంచి కొత్త పన్ను రేట్లు అమల్లోకి వచ్చాయి. దేశంలోని ప్రతి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేలా భారతీయ జనతా పార్టీ ప్రణాళికల సిద్ధం చేసిందన్నారు. జీఎస్టీ సంస్కరణల గురించి సామాన్య ప్రజలకు తెలియజేసి వాటి ఫలాలు పేదలకు చేరే విధంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు.నాపై నమ్మకంతో బిజెపి వికారాబాద్ జిల్లా జిఎస్టి కన్వీనర్ గాని నియమించిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామ్‌చందర్ రావుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## 143లో భూమి పొందిన లబ్ధిదారులకు తక్షణం నివాస స్థలాలు కేటాయించాలి : జి టీ శ్యామ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం అప్పాయిపల్లి శివారు నందు సర్వే నం. 143లో గతంలో పేదలకు కేటాయించిన పట్టా సర్టిఫికెట్ల పై తగిన చర్యలు తీసుకొని, ఇప్పటికే పట్టా పొందిన వారికి నివాస స్థలాలను కేటాయించవలసిన అవసరం ఉందని ఈరోజు వనపర్తి %×ఱుాజ% ప్రజావాణి సమావేశంలో అంతరా జ తీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించింది.ఈ వినతి పత్రంలో, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ప్రతి పౌరుడికి హక్కుగా ఉన్న "%=అస్త్రష్ట్ శీ ూప్తవశ్రీవతీ%" ( నివాస స్థలం ) ను ఆధారంగా చేసుకుని, %ూబతీజవఎ చీశీ%. 143లో భూమి పొందిన లబ్ధిదారులకు తక్షణం నివాస స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి: జి.టి. శ్యామ్, జిల్లా అధ్యక్షులు: సి. విశ్వం బాబు, జిల్లా జనరల్ సెక్రటరీ: గొర్ల శైలన్ కుమార్,జిల్లా ప్రచార కార్యదర్శి: గంధం శివకుమర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన విగ్నేష్‌కు ఆర్థిక సహాయం అందజేసిన బిసి పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షులు గుడుషా



**మదనపురం మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా మదనపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన గెంటిల బిందు కురుమూర్తి దంపతుల కుమారుడు విగ్నేష్ రెండున్నర సంవత్సరాలు ఊపిరితిత్తులలో నిమ్ము చేరి అస్వస్థతకు గురయ్యాడు వెంటనే తల్లిదండ్రులు హుటాహుటిన హైదరాబాద్ బేగంపేటలోని వెల్నెస్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లి అడ్మిట్ చేయడం జరిగింది. ఆర్థిక పరంగా ఇబ్బందులు పడుతున్న విగ్నేష్ తల్లిదండ్రులను చూసి విషయం తెలుసుకున్న బీసీ పొలిటికల్ జేఏసీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గుడూషా హాస్పిటల్ దగ్గరికి వచ్చి విగ్నేష్ ను పరామర్శించి తల్లిదండ్రులను ధైర్యంగా ఉండమని ఓదార్చి రూపాయలు 10.000 ఆర్థికసహాయం ఇవ్వడం జరిగింది. ఇంకేమైనా అవసరం ఉంటే మళ్లీ నాకు తెలియజేయండి ఏ సమయంలోనైనా నేను మీకు అందుబాటులో ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులు, బంధువులు గుడుషాకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కృష్ణ మేజర్‌న్యూస్:** గుడేబల్లూర్‌లోని మార్గదర్శి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి. నర్సింహులు, మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి, మార్గదర్శి పాఠశాల ప్రిన్సిపాల్ డి. భీమ్ రెడ్డి, వాయిస్ ప్రిన్సిపాల్ శ్రీలత, మాగనూర్ మార్గదర్శి ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, కోశాధికారి పూజారి లక్ష్మన్న, ఉపాధ్యాయులు మహేశ్వరి, రేణుక ,భవాని, లిఖిత, ఊర్మిళ, స్వాతి, చైతన్య, నవీన్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్, విద్యార్థులు ,గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** వివాహిత అదృశ్యమైన సంఘటన పల్లెగడ్డలో చోటుచేసుకుంది.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని పల్లెగడ్డ గ్రామానికి చెందిన పాండయ్య కూతురు నవనీత(22) ను వికారాబాద్ జిల్లా, చౌడపూర్ మండలం, వీరాపూర్ గ్రామానికి చెందిన రాఘవేందర్ కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఒక్క కుమారుడు కలడు. కాగా ఈనెల 20వ,తేదీన పల్లెగడ్డకు నవనీత దంపతులు కుమారునితోపాటు పెద్దల పండుగకు వచ్చినారని, ఆరోజురాత్రి అందరూ భోంచేసి నిద్ర పోయినారు.రాత్రి దాదాపు 2గంటల సమయం నుండి నవనీత కనిపించడం లేదని,తెలిసిన వారిని చుట్టుపక్కల వారిని అడిగిన ఆచూకీ లభించనందున సోమవారం తండ్రి పాండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## పెండింగ్ కేసులు వేగవంతం చేయాలి

### - డిఐజి ఎల్ ఎస్ చౌహాన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేయాలని డిఐజిఎల్ఎస్‌చౌహాన్ సూచించారు. వార్షికతనిఖీల్లో భాగంగా సోమవారం రికార్డుల పరిశీలన, పెండింగ్ కేసులపై మహమ్మదాబాద్, మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్, డిఎస్పి కార్యాలయంలను సందర్శించి వార్షిక తనిఖీ చేశారు. శ్రద్ధ, క్రమశిక్షణ, పారదర్శకతతో శాంతిభద్రతలకు కృషి చేయాలని సూచించారు. తనిఖీ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డిఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సిఐ గాంధీ నాయక్, మహమ్మదాబాద్, రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

### - ప్రజావాణికి 72 ఫిర్యాదులు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అధికారులను ఆదేశించారు. సమీకృతజిల్లా కార్యాలయాల సముదాయ ఎన్ఐ.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 72 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను రెవెన్యూ అదనపు కలెక్టర్‌తో పాటు కలెక్టరేట్ ఏ.ఓ.సువర్ణ రాజ్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరిం చాలని ఆదేశించారు ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఆర్‌డిఓపిడి ఉమాదేవితో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారు లకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 28 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్నిశాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్ ఉపాధ్యక్షుడు కుసురు రవికుమార్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల వాలీబాల్ అసోసియేషన్ నూతన మండల కమిటీని సోమవారం మరికల్ యువక మండలి భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక జిల్లా వాలీబాల్ కమిటీ అబ్జర్వర్లు సాయినాథ్, అనంతసేన నవీన్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జి రాజేష్ యాదవ్.ఉపాధ్యక్షులు కుసురు రవికుమార్.యువర్ రాజ్ గౌడ్. బోయ అంజి.అనిల్ కుమార్ గౌడ్ ప్రధాన పోషకులుగా సుధాకర్ గౌడ్ గౌరవ అధ్యక్షులుగా జైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా రవి ప్రకాష్ యాదవ్. కార్యనిర్వాహణ కార్యదర్శులుగా సురేష్.అశోక్. కోశాధికారిగా లక్ష్మీకాంత్. సంయుక్త కార్యదర్శిలుగా ఫారుక్, వెంకటేష్, మహేంద ర్, హాసేన్,కార్యవర్గ సభ్యులు గా: ఎరుకలి శ్రీను, రఘు, హనీఫ్,సలహాదారులుగా శ్రీనివాసులు టీచర్, హరిప్ర సాద్, రామన్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, అంజి, రఘు ట్రైసన్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు రాజేష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో వాలీబాల్ అంటేనే మరికల్ మండలానికి ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక స్థానం ఉండేది, మళ్లీ అదే పూర్వవైభవం తీసుకొస్తా మని, గ్రామ స్థాయిలో యువ కులకు వాలీబాల్ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు, రాష్ట్రస్థాయి క్రీడాకా రులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## అంగరంగ వైభవంగా 20వ దసర శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగాప్రారంబ మయ్యాయి. ప్రతిరోజు ప్రత్యేక పూజల్లో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉదయం గణపతి పూజ ప్రార్ధన, సస్తి పుణ్యవచనం, కంకణ ధరణం, ద్వాజారోహనం,నవ కళశ స్థాపన, అభిషేకం, సాయంత్రం బతుకమ్మ,అశ్వ వాహనంలో అమ్మవారిని ఆలయం చుట్టూ ఊరేగించి పల్లకి సేవ రథోత్సవం నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చిన్నారులు మహిళలు నృత్య ప్రదర్శన చేశారు. సోమవారం మొదటిరోజు కావడంతో అమ్మవారిని తహసిల్దార్ ఇల్లూరి సతీష్ కుమార్ దర్శించుకున్నారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు కట్టా సురేష్, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి,మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ, మహిళలు, పురుషులు, యువకులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండలంలోని మురహరి దొడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ, దయల్ సుదర్శన్ అనారోగ సమస్యలతో బాధపడుతు నగరంలోని, కార్పొరేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఆనంతరం వైద్య ఖర్చుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకొనగా, మంత్రి డాక్టర్ వాకటి శ్రీహరి సహకారంతో బాధితులు నారాయణ కు రూ.10 వేలు , సుదర్శన్ కు రూ.20వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు అయ్యాయి. ఈ మేరకు సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, నాయకులు పల్లె సురేష్, రాకేష్ మాట్లాడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరం అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుర్జాల్ సంతోష్ పాటిల్,మాజీ ఎంపీటీసీ శారధనాగప్ప, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# వీసాల పేరిట పాస్టర్ ఘరానా మోసం

### - ఉద్యోగాలు ఇప్పిస్తామని టోకరా.

### - నకిలి ఏజెంట్ పై ఏపీలోని సక్కినేటిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

### - గద్వాల ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సొంతూరులో ఉపాధి కరువై ఇజ్రాయిల్ లాంటి దేశాలకు వలస వెళ్తున్న పలువురు నకిలీ ఏజెంట్ల చేతుల్లో బాధితులు మోసపోతూనే ఉన్నారు. అమాయకుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న ఏజెంట్లు డబ్బుల సంపాదనే లక్ష్యంగా విజిట్ వీసాలు కట్టబెడుతున్నారు. డబ్బులు సంపాదించుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆశతో వెళ్తున్న పలువురు మోసపోయి అప్పుల కుప్పల్లో చిక్కుకుపోతున్నారు. మోసపోయామని తెలుసుకొని ఎలాగోలా స్వదేశానికి వచ్చిన వారికి ఏజెంట్లు డబ్బులు తిరిగివ్వడం లేదు. ఇలా అక్కడికి పోలేక ఇక్కడ ఉన్న పని కోల్పోయి అప్పులపాలవుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ కోనసీమ జిల్లా సకినేటిపల్లి మండలానికి చెందిన బాలక్రిష్ణ, ప్రసాద్, చిట్టిబాబు, ప్రభుదాస్, భారతీ, సునీల్, రత్నకుమారి, బేబి కిషోర్, విజయ్ మోహన్, పద్మతో పాటు మరికొందరు ఇజ్రాయిల్ లో ఉద్యోగాల కోసం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఓ చర్చి ఫాస్టర్ ను సంప్రదించారు. విజిట్ వీసా పేరుతో ఇజ్రయిల్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుండి లక్షల వరకు వసూలు చేసి గత సంవత్సర క్రితం కోనసీమ జిల్లాలకు చెందిన మొత్తం 42 మందిని టూరిస్ట్ వీసా పేరుమీద ఇజ్రాయిల్ కు తీసుకెళ్లగా అక్కడ కొన్ని ప్రదేశాలు చూసిన తర్వాత అక్కడే ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికాడని,కొంతకాలం తర్వాత ఆ దేశం అధికారులు టూరిస్ట్ వీసా మీద వెళ్లిన వారిని తిరిగి భారత్ కు పంపడంతో వీసా ఖర్చులు, టికెట్ ఖర్చులు పోగా మిగిలిన డబ్బులు తిరిగి ఇవ్వాలని ఏజెంట్ కె.సుదర్శన్ పై ఒత్తిడి తీసుకురావడంతో అందుకు తగ్గటు బాధితులకు చెక్కులు అందజేయాగా బ్యాంకులో డబ్బులు లేకపోవడంతో బాధితులు నిలదీయగా కాలయాపన చేయడంతో కొందరి బాధితులకు కొంత నగదు ఇవ్వడం జరిగిందని, మాకు కూడా డబ్బులు ఇవ్వాలని ఏజెంట్ పై ఒత్తిడి తీసుకురావడంతో తిరిగి బాధితులపై బెదిరింపులకు పాల్పడగా బాధితులు వారం రోజుల నుంచి ధరూర్ మండల కేంద్రంలోని చర్చిలో జీవనం గడుపుతున్నారు. నేటికి ఏజెంట్ అబ్రహం డబ్బులు ఇవ్వకపోవడంతో సోమవారం గద్వాల జిల్లాలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక రోడ్లపై తిరుగుతున్నామని, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారు.

## మూడు ఇళ్లల్లో చోరీ

**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బుద్ధారం పాడిగడ్డ తాండ లో తాళం వేసిన ఇంట్లో బీరువాను పగలగొట్టి 20 వేల రూపాయలు 15 తులాల వెండి పట్టీలు దొంగతనం చేసినట్లు వర్తవత్ ననుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో వ్యవసాయ పొలం దగ్గర భోజనం చేసి ఇంట్లో పడుకొని ఉంటే ఇంటి ముందు నిలిపిన మోటర్ సైకిల్ సెల్ ఫోన్ దొంగిలించారని సంగనముని శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు అదే విధంగా మండల పరిధిలోని బుద్ధారం గ్రామ లో గోపాలపురం వెంకటయ్య తాళం విరగొట్టి బీరువాలో ఉన్న రెండు తులాల నాను కమ్మలు మాటీలు నాలుగు జతల కాల పట్టీలు దొంగతనం చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు

సూర్య
www.suryaa.com



## బాలాత్రిపుర సుందరిగా మైసమ్మవారు

**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రులలో భాగంగా మండల పరిధిలోని ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారు సోమవారం బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఉత్సవాలలో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఈఓ నరసింహులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు,ఆలయ సిబ్బంది గోపాల్, రమేష్, మల్లేష్, గ్రామ పెద్దలు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేట శక్తి పీఠంలో ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీసంత్ మఠ మూలమహాసంస్థానం- శక్తి పీఠంలో సోమవారం దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు శ్రీదేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారు శ్రీ బాలాత్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీదోమ సుధాకర్ వాణి దంపతులు పాల్గొన్నారు.శ్రీ బాలా త్రిపురసుందరి దేవికి అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చన వేడుకలు నిర్వహించారు.పూజా క్రతువులు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ,ప్రముఖ కృష్ణ యజుర్వేద స్మార్త పండితులైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి మార్గదర్శనములో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు లకు శాంతనంద పురోహిత భక్తులకు దేవి మాలదారణ చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ రహదారిని పరిశీలించిన అధికారులు



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కుస్థలం ఇప్పటికే ఖరారు కాగా... రహదారిని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సోమవారం పరిశీలించారు. అతి తొందరలో సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభం కానుందని, త్వరలోనే షెడ్యూల్ ఖరారయ్యే అవకాశం ఉందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారని, మంత్రి ఆదేశాల మేరకు రహదారి పరిశీలించామని అధికారులు అన్నారు. వేలాది మంది విద్యార్థులు ఒకేచోట చదువుకునేలా సీఎం రేవంత్ ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నారని అన్నారు. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సతీష్ కుమార్, రాఘవేందర్ రెడ్డి నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ రవికుమార్ పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ సీజ్



**కృష్ణ మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి 167 నల్లగట్టు నుంచి కృష్ణ మండలానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన వెలసిన ఇట్టుక బట్టిల్లో అక్రమంగా డంపు చేసిన ఇసుకను సోమవారం సీస్ చేసినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఇట్టుక బట్టిల్లో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా ఇసుక డంపు చేసిన విషయాన్ని మండల ప్రజలు తహశీల్దార్ దృష్టి తీసుకెళ్లగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ డంపు స్థలాన్ని చేరుకుని పరిశీలించి రెండు టిప్పర్ల ఇసుక ఉన్నట్లు గుర్తించి తహశీల్దార్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆనంతరం సీజ్ చేసిన ఇసుకను ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి అవసరమైన లబ్ధిదారులకు ఉపయోగించనున్నట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఎవరైనా ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా ఇసుక ను తరలించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

## ఎస్ఎస్‌కే సమాజ్ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి

### - రాష్ట్ర సిఎంసి సభ్యుడు నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** సహస్రార్జున క్షత్రియ సమాజ్ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆసంఘం రాష్ట్ర సిఎంసి.సభ్యుడు నందు నామాజీ ,సంఘం పెద్ద నారాయణరావు నగరి కోరారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని ధూల్ పేట ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో ఆసఘం విద్యార్థి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సత్యనారాయణరావు చామకూర, ఉపాధ్యక్షులుగా ఉమాకాంత్ బసూదే, మంత్రిగా నారాయణరావు పవార్, ఉపమంత్రిగా తులసీదాస్,నగేష్ మిస్కిన్, కోశాధికారిగా కిరణ్ నగరి, నారాయణరావు కాంజి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతు సంఘం పేద విద్యార్థులకు చేయూత అందించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

## కొనసాగుతున్న ఉచిత కంటి పొర చికిత్స శిబిరం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సి. ఎల్.ఆర్. విద్యా సంస్థ లో శంకర నేత్రాలయ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చీమర్ల జగదీశ్వర్ రెడ్డి హేమలత సౌజన్యంతో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం కొనసాగుతున్నది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 160 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో కంటి ఆపరేషన్ అవసరమున్న వారికి ఈ నెల 25 నుండి ఆపరేషన్ చేసి మరియు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయబడును. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి చీమర్ల రమేష్ రెడ్డి, విద్యా సంస్థ కరస్పాండెంట్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, ప్రిన్సిపల్స్ సందీప్ కుమార్, ప్రకాష్ రెడ్డి, రవీందర్ రెడ్డి సిబ్బంది రాజు అర్వల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోనును బాధితునికి అప్పగించిన దేవరకద్ర ఎస్సై నాగన్న



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండలం చిన్నరాజాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాసులు. తెలియజేయడమే మనగా నా యొక్క ఫోన్ జూన్ 11వ తేదీన మిస్సయిన ఫోను ను దేవరకద్ర పోలీసు వారు సీఈఐ ఆర్ పోర్టల్లో ఎంట్రీ చేసి ఐటీ కోర్ టీం సహాయం తో దేవరకరా ఎస్సై నాగన్న మరియు సిబ్బంది పోలీసు వారు ఈరోజు వెతికివ్వడం జరిగింది అని వారికి నా యొక్క ధన్యవాదములు. తెలుపుతున్నానని వారు తెలియజేశారు.

## అంబులెన్స్‌లో ప్రసవం తల్లి,బిడ్డ క్షేమం



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** అమ్మాపూర్ గ్రామానికి చెందిన మయూరి అనేగర్భిణి 108అంబులెన్స్‌లో ప్రసవించింది. సోమవారం ఉదయం పురిటినొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న108నవాబుపేట సిబ్బంది ఈఎంటీ యాదయ్య, పైలెట్ ఖాజా హుస్సేన్లు గర్భిణిని నవాబుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా మండల పరిధిలోని గురుకుంట సమీపంలో పురిటినొప్పులు తీవ్రమయ్యాయి.వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా మగ బిడ్డకు జన్మనిచ్చింది.తల్లి,బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది ఈఎంటీ యాదయ్య, పైలట్ ఖాజాహుస్సేన్ లను వైద్య అధికారులు, సిబ్బంది, ప్రజలు అభినందించారు.

## తల్లి సెల్ ఫోన్ ఇప్పించ లేదని యువకుడు ఆత్మహత్య

**లింగాల,మేజర్ న్యూస్:** తల్లి సెల్ పోన్ ఇప్పించ లేదని క్షణికావేశానికై గురైన మండల కేంద్రానికి చెందిన చరణ్(18) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం లింగాలలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తన వద్దగల సెల్ పోన్ ను ఇటీవల ముగిసిన గణేష్ నిమజ్జనం రోజు పోగొట్టుకున్నాడు. మరో ఫోన్ ఇప్పించాలని తల్లిని కోరగా జీతం వచ్చిన వెంటనే ఇప్పిస్తానని తల్లి చెప్పింది. తల్లి గీత మండల కేంద్రంలోని సీహెచ్సీలో పని చేస్తుంది.పని నిమిత్తం నాగర్ కర్నూల్ వెళ్లగా ఇద్దరు అన్నదమ్ములు ఇంటిలోనే ఉన్నారు. ఒక గదిలో తమ్ముడు ఉండగా మరో గదిలో ఉన్న చరణ్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి దేవేందర్ ఇదివరకే మరణించాడు. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ సోమవంశ సహస్త్ర అర్జున క్షత్రియ (ఖత్రి) సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం.



**అలంపూర్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో సోమవారం నుండి దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు కావడంతో శ్రీశ్రీశ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో మాతా అంబాభవాని దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దేవయ్య పాల్గొని ఈ కార్యక్రమాన్ని మనము ఈ 11 రోజులపాటు ఆనందోత్సావాలతో జరుపుకోవాలని కోరారు. శాంతినగర్ పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీర్వాదాలుతీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు.

## మంత్రుల ఇళ్ళ ముట్టడిలో పాల్గొన్న జీవీఎస్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్



**పాలమూరు మేజర్ న్యూస్:** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసివేయాలని, లంబాడీలను అణచివేసే దుర్మార్గాలు, కుట్రలను ఖండించాలని, సోయం బాబురావు, తెల్లం వెంకట్ రావును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు జరిగిన నిరసనలో జీవియే జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**రేవల్లి మేజర్ న్యూస్ :** విజయదశమి సందర్భంగా నిర్వహించే దేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం మండలంలో ఘనంగా ప్రారంభమైనవి. ఈ సందర్భంగా మండలంలోని నాగపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్దా శ్రీ దుర్గ మాత యూత్ అధ్యక్షుడు నాగం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు.ఆలయ ప్రాంగణం లో దుర్గ మాత విగ్రహంను ఏర్పాటు చేశారు.యూత్ సభ్యులు జ్ఞానేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లాలూ,సాయి, ప్రవీణ్ పాల్గొన్నారు. తలుపునూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం దేవి విగ్రహాన్ని ఆటపాటలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఆలయం దగ్గరికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటి నుండి మొదలైన ఈ ఉత్సవాలు విజయదశమి పండుగ వరకు కొనసాగుతాయని గ్రామంలోని ప్రజలంతా ఈ ఉత్సవాలలో పాల్గొనాలని తెలిపారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం అరవైశ్య మహిళలు, పురుషులు పట్టణంలోని హై స్కూల్ దగ్గర అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి కలశాలు, అమ్మవారి ఉత్సవ విగ్రహం పట్టణ పుర వీధుల గుండా ఊరేగింపు లో. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి ఊరేగింపు చేశారు. వాసవి మాత ఆలయానికి చేరుకొని కలశాలను ఆలయంలో సమర్పించారు ఆలయ అర్చకులు కిట్టు స్వామి అమ్మవారికి మహా మంగళ హారతి అనంతరం. అరవైశ్య మహిళలు, భక్తులకు తీర్థ ప్రసాదలను వితరణ చేశారు.

## శ్రీ లలితా దేవి ఆలయంలో అమ్మవారి మాలధారణ



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి ఆలయంలో 11 రోజులపాటు జరగనున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి మాలధారణ 30 మంది స్వాములు, శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానంలో దీక్షను స్వీకరించారు. 11 రోజులపాటు కఠినమైన దీక్ష చేస్తూ, ఉదయం, సాయంత్రం తల స్నానం ఆచరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు తోపాటు, సేవలో పాల్గొంటారు. ఆలయంలో తొమ్మిది రోజులపాటు నిర్వహిం చిన చండీ హెూమం కార్యక్రమంలో దంపతులు పాల్గొనడం జరుగుతుంది. మొదటిరోజు గణపతి .పూజ ,పుణ్యహావచనం, కలషస్తపన, రక్షకంకణ ధారణ, అఖండ దీపస్తపనం, బాలత్రిపుర సుందరి దేవి అమ్మవారుగా ఆలయంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మాలధారణ మాతస్వాములు, స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం పూజ అనంతరం అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాలధారణ స్వాములు . భక్తులు.పాల్గొన్నారు.

## రోడ్లపై తిరిగి ఆవులను యజమానులకు అప్పగించండి, లేదా గోశాలకు తరలించండి

### - విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్ల పైన ఉన్న ఆవులను యజమానులకైనా అప్పగించేలా చర్యలు తీసుకోవాలని. లేదా గోశాలకు తరలించేలా ప్రత్యేక చూపాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఆవులకు లంపిస్ అనే వ్యాధి సోకే ఇప్పటికే ఐదు ఆవులు మృత్యు వాత పడ్డాయి అన్నారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ఆవులు అనారోగ్యం పాలవుతున్నాయన్నారు. ఈ అంశాలపై వెంటనే కమిషనర్ స్పందించి చొరవ తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్, నగర అధ్యక్షులు నీరటి వెంకటేష్, విజయ్ , ఆకాష్, అనిల్, చక్రి, శివ లడ్డు, నగేష్, చరణ్, సతీష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కేటి దొడ్డి మండలంలోని వివిధ గ్రామాల సమస్యల పైన జిల్లా కలెక్టర్‌కి వినతి

### - ఎమ్మార్పీఎస్ నాయకులు జంబయ్య



**కేటి, దొడ్డి మేజర్ న్యూస్:** మండలంలో వివిధ గ్రామాలు గువ్వల దీన్నే,పూజారి తాండ,ఇరికి చెడు గ్రామాలకు ఇప్పటివరకు రోడ్లులేకపోవడం చాలా బాధాకర%శీ% ఈరోడ్లమీదపోవాలంటే వాహనదారులు, విద్యార్థులు, రైతులు,చాలా ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే చాలు ఈ రోడ్ల పైన నీళ్లు ఆగి గుంతలు పడి అద్వానంగా మారడం మరియు చుట్టుపక్కల ఉన్న పొలాలకు పోవడానికి రైతులు మరియు స్కూల్ విద్యార్థులకు, ఇతరత్రా వారికి చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం వర్షా కాలం వచ్చిందంటే విద్యార్థు లు కిందపడి లేచిపోతు న్నారు. మరియు వాహనదారులకు కూడా అదే పరిస్థితి ఈ రోడ్డు మీద పోవా లంటే వాహనదారులకు పెన్స్ కూడా వస్తున్నాయి అని అంటు న్నారు. అలాగే మా గ్రామా లకు బస్సు సౌకర్యాలు కూడా లేవు మా గ్రామాల నుండి విద్యార్థులు నంది న్నె గ్రామానికి జిల్లా పరిషత్ ఉన్నం త పాఠశాలకు చాలా మంది విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి ప్రతినిత్యం వెళుతూ ఉంటారు. వారికి సరైన బస్సు సౌకర్యం లేదు, ఇది ఇలా ఉండగా.. వివిధ గ్రామాల ప్రజలు అవసరం ఉండి ఇంకో ఊరికి వెళ్లాలంటే బైకులు పట్టుకొని పోవాల్సి వస్తుంది. బైకులు లేని వారు నడకతో వెళ్లాలి అంటు న్నారు. మరియు ఇంత విజ్ఞాన కాలంలో విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.అలాగే పింఛనుదారులు స్థానికము నుండి పోస్ట్ ఆఫీస్ ఉండే ఊర్లకు వృద్ధులు వికలాంగులు వెళ్లడం కూడా చాలా బాధాకరం అన్ని అన్నారు. ఈ సమస్యల పైన కలెక్టర్ గారికి వినతి పత్రం ద్వారా ఎంఆర్పిఎఫ్ నాయకుడు మండల్ అధ్యక్షుడు జంబయ్య వినతి పత్రం ద్వారామాగ్రామాల సమస్యలకుసౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**నర్వ మేజర్ న్యూస్:** జూనియర్ కబడ్డీ పోటీలలో నారాయణపేట్ జిల్లా జట్టుకు కేజీబివి నర్వకు చెందిన నలుగురు విద్యార్థినులు అండర్-16 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పి.ఇ.టి. త్రివేణి తెలిపారు. సోమవారం మరికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనే జిల్లా జట్టులో చోటు దక్కించుకున్నారు. ఎంపికైన విద్యార్థినులు పి. సుకన్య, కె. లతకుమారి, వై. మౌనిక, సి. భారతి లు ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. కేజీబివి విద్యార్థులు క్రీడలలో కూడా విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయికి చేరుకోవడం చాలా గర్వకారణం అని పి. ఈ. టి. త్రివేణితో పాటు పలువురు ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా కేజీబివి నర్వ ప్రత్యేక అధికారి శిరీష మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, సహకారం, పోరాట స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయి. రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మెరుగైన ప్రదర్శన చేసి విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అమ్మవారి ఆలయాలలో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు





**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం మరియు శ్రీ అంబా భవాని దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి కొత్తకోట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమ చంద్రకాంత్ ఆధ్వర్యంలో మొదటి రోజు వాసవీ మాతాను శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారిని అలంకరించారు. ఆలయంలో మొదటి రోజు పూజలో పాల్గొన్న భక్తులచే గణపతి హెూమం అమ్మవారి కుంకుమార్చన అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మధ్యాహ్నం అన్నదానం మరియు రాత్రికి అల్పాహారం ఏర్పాటు చేశారు. కొత్తకోట పట్టణంలోని శ్రీ అంబా భవాని దేవాలయంలో అమ్మవారిని శ్రీ బాల త్రిపుర సుందరి మాతగా అలంకరించారు. తమిళనాడు చెన్నై పట్టణం నుండి వచ్చిన ప్రత్యేక అలంకరణ దారులు అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శింప చేశారు. ఈ నవరాత్రులలో ఈ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ తరపున నిర్వాహకులు పొగాకు మహేష్ బాబు సోదరులు అన్నదానం మరియు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం : పూర్వ విద్యార్థుల మిత్రబృందం



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** అనారోగ్యంతో మృతి చెందిన తోటి మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆ కుటుంబానికి అండగా నిలిచింది. ధరూరు మండలం గార్లపాడు గ్రామానికి చెందిన తోటి స్నేహితుడు తెలుగు శ్రీనివాస్ ఈనెల అనారోగ్యంతో మృతి చెందగా పూర్వ విద్యార్థుల సహాయంతో 50వేల రూపాయలను విరాళంగా జమచేసి వారి కుటుంబ సభ్యులైన కుమార్తె దీపిక పేరుపై గద్వాల పోస్ట్ ఆఫీస్ నందు ఫిక్స్ డిపాజిట్ చేసి ఉదారతను చాటుకున్నారు. ఫిక్స్ డిపాజిట్ కాగితాలను వారి కుటుంబ సభ్యులకు మిత్ర బృందం తరపున పీఈటీ శ్రీనివాసులు చేతుల మీదుగా అందజేశారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం ఫిక్స్ డిపాజిట్ చేసినందుకు సంధ్య, దీపిక పూర్వ విద్యార్థుల మిత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉప్పేరు నరసింహ,జి.చంద్ర శేఖర్,బ్యారం రవి,సహదేవులు, పూర్వ విద్యార్థి మృతుడి భార్య వారి కుమార్తె సంధ్య,దీపిక తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవములు



**రాజోలి మేజర్ న్యూస్:** రాజోలి మండల కేంద్రము లో నీ శ్రీ అంభా భవాని మాత ఆలయం లో మరియు శ్రీ భ్రమరాంబ ఆడివేశ్వరస్వామీ ఆలయం లో ఉన్న అమ్మవార్లు శ్రీ బాలా త్రిపురసుందరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు మండలంలో నీ ముండ్లడిన్నె గ్రామంలోదుర్గాదేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన మైనారిటీ వర్గాలకు ద్విచక్ర వాహనాలు (మోపెడ్స్/బైక్స్) కొనుగోలు కొరకు ఆర్థిక సాయం

### - జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత

గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మైనారిటీల కొరకు "ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన" మరియు "రేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం" అనే రెండు కొత్త పథకాలను స్వయం ఉపాధి కొరకు ప్రారంభించిందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. "ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం" కింద వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలకు స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. "రేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం" పథకం కింద, ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన మైనారిటీ వర్గాలకు ద్విచక్ర వాహనాలు (మోపెడ్స్/బైక్స్) కొనుగోలు కొరకు ఆర్థిక సాయం అందించనున్నారని తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ https://tgobmms.cgg.gov.in ద్వారా అక్టోబర్ 6 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతర వివరములకు 7013032567 నెంబర్ ని సంప్రదించగలరనీ తెలిపారు

## ఎంబీబీఎస్ సీట్ సాధించిన రైతు బిడ్డ



**మక్తల్ మేజర్ న్యూస్** పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ లో సీట్ సాధించాడు ఓ రైతుబిడ్డ మండల పరిధిలోని మద్వార్ గ్రామానికి చెందిన కురువ పీడెప్ప కుమారుడు సిద్దు నీట్ లో మంచి ర్యాంక్ సాధించి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించిందిండం పట్ల సిద్దుని తల్లి సత్తెమ్మ వ్యవసాయ కూలీ కాగా,తండ్రి పిడెప్ప వ్యవసాయం చేస్తూ తమ కొడుకుని చదివిస్తూ తన నమ్మకాన్ని తన కొడుకు నిలబెట్టాడని తల్లిదండ్రులను ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మద్వార్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంబీబీ ఎస్ సీటు సాధించిందిన గ్రామం నుంచి ఎం బీబీఎస్ కు ఎంపికైన తొలి విద్యార్థి కావడంతో హర్షం వ్యక్తం చేసి వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కర్నె శ్రీనివాస్, ప్యాట్ల నాగమ్మ,ప్యాట్ల నరసింహ, ప్యాట్లఅంజప్ప, ఏ.రాజు, బి.నరసింహ తిమయ్య తదితరులు ఉన్నారు

## మానపాడు తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా మానపాడు మండలం కొర్విపాడు గ్రామం రేషన్ డీలర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీ ఎస్ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస శర్మ జోషికి వినతి పత్రం అందజేశారు. రేషన్ కార్డుల కొర కు గ్రామంలో 40 మంది దగ్గర డబ్బులు వసూళ్లు చెసినా ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు. ఇన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ జరిపిన డీలర్ పై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్ పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణికి 41 ఫిర్యాదులు

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 41ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను సంబంధిత అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సేంద్రీయ వ్యవసాయ సాగు పై అవగాహన సదస్సు



**గద్వాల్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఆర్గానిక్ దినోత్సవ సందర్భంగా (ప్రపంచ సేంద్రియ వ్యవసాయ సాగు దినోత్సవం) సందర్భంగా గద్వాలలోని బ్రహ్మకుమారిస్ ఓంశాంతి ఆధ్యాత్మిక రాజయోగ కేంద్రంలో సోమవారం ఉదయం సేంద్రియ వ్యవసాయ సాగు విధానాల ద్వారా మరియు సేంద్రియ ప్రయోజనాల గురించి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జిల్లాల చిన్నారెడ్డి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రి నాయక్, బ్రహ్మకుమారి సంస్థ యోగి వ్యవసాయ సాగు వ్యవస్థ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అరుంధతి అక్కయ్య మరియు సేంద్రియ వ్యవసాయ సాగు చేస్తున్నటువంటి సీనియర్ రైతులు మరియు ఓం శాంతి బ్రహ్మకుమారి గద్వాల జిల్లా ఇన్చార్జి బ్రహ్మకుమారి మంజుల గారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ఓం శాంతి సభ్యులు మరియు సంగాల అయ్యప్ప రెడ్డి జిల్లాలోని రైతులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## తుంగభద్ర నది ఒడ్డున ఉన్న గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కరువు



**రాజోలి మేజర్‌న్యూస్:** రాజోలి మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పక్కనే తుంగభద్ర నది ఉన్న ఇసుక దొరకడం లేదని వాపోతున్నారు ఇసుక గురించి ఆన్లైన్లో అప్లై చేసుకున్న డబ్బులు కట్టిన ఇసుక రావడంలేదని లబ్ధిదారులు అంటున్నారు మండలంలోని తుమ్మిళ్ళ గ్రామం నుంచి ఇసుక అక్రమంగా టిప్పర్ల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తున్నారని అన్నారు. మాకుఇసుక కావాలని అడిగితే రేపు వస్తాం మాపువస్తాము అని మాటలు దాటవేస్తున్నారని అని అంటున్నారు. పలుమార్లు మైనింగ్అధికారులకు తెలియజేసిన ఏమీ పట్టించుకోవడంలేదని కనీసం రెవెన్యూ అధికారులైన అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ల ఇసుకను తనిఖీ చేసి లబ్ధిదారులకు ఇసుక చేరే విధంగా సహాయం చేయాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి ఆర్ విజయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఆనంద్ బాబు బెత్లహేము చాంద్ పాషా లక్ష్మన్న పాల్గొన్నారు. అనంతరం రాజోలి మండలతహసిల్దార్ రామ్మోహన్ గారికి కెవిపిఎస్ సంఘం తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## అంబేద్కర్ కళాభవనం రక్షణకు పోరాటం : జేఏసీ



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఉర్దూగర్ నిర్మాణం ఎత్తి వేసే వరకు పోరాటం చేస్తామని అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో జరిగిన జేఏసీ సమావేశంలో దళిత బహుజన ఎస్సీ ఎస్టీ బీసీ, ప్రతినిధులు నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, కో చైర్మన్ లుగా రాయి కంటి రాందాస్ మాదిగ,మల్లెపో గు శ్రీనివాసులు, వైస్ చైర్మన్ సారంగి లక్ష్మీకాంత్, చీఫ్ కోఆర్డినేటర్ మూల కేశవులు, గౌరవాధ్యక్షులు కాడం బాలరాజ్ అధ్యక్షులు పాతూరు రమేష్, కార్యనిర్వాక అధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ అధికార ప్రతినిధి యాంకి రమేష్ ప్రధాన కార్యదర్శి రాజాగాని అశోక్, ఉపాధ్యక్షులు బ్యాగరి వెంకటస్వామి నరేందర్ కేతావత్ యాదగిరి నాయక్ అమరచింత విజయ్, రవిచంద్రన్లతో పాటు మరి కొంతమందిని కార్యదర్శులు సభ్యులుగా ఎన్నుకున్నారు. ఉర్దూ గార్ ఎత్తివేయాలి", కళాభవన్ స్థలం ను రక్షించుకుందాం, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కమిటీల నిర్మాణం చేసి, బీసీ ఎస్సీ ఎస్టీల ను బలోపేతం చేస్తూ భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావాలని తీర్మానించుకున్నారు.

## వనపర్తి జిల్లాలో ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### - జిల్లావ్యాప్తంగా కొలువుదీరిన అమ్మ వారు



**వనపర్తి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శరన్నవరాత్రి ఉత్సవాల పండగ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాలలో వేద పండితులచే మంత్ర మంత్రాచ్ఛారణ ల మధ్య అమ్మవారిని ప్రతిష్టించారు. మొదటిరోజు అమ్మవారు బాల త్రిపుర దేవి గా దర్శనమిచ్చారు. జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డ శివాలయంలో, మున్నూరు కాపు సంఘంవారు బండారు వీధిలో ప్రతిష్టించిన అమ్మవారు, వెంకటేశ్వర దేవాలయంలో, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, కృష్ణదేవరాయ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో, జిల్లా కేంద్రంలోని అన్ని కాలనీలలో అమ్మవారిని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. నేటి నుంచి అక్టోబర్ రెండు వరకు 11 రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు పూజలు నిర్వహిస్తారు. భక్తుల ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ డిమాండ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని జిల్లాలోని అన్ని మండలాల ధర్నాలు చేపట్టే పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మరియు సీనియర్ మెట్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు తెలకపల్లి మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం నందు ఏపీవో మల్లేష్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నర్సింహా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 15 రోజుల్లో పెండింగ్ వేతనాలు చెల్లించాలని పటిష్టమైన చట్టం ఉన్న ప్రభుత్వము ఆ చట్టాన్ని తుంగలో తొక్కి నిర్వీర్యం చేస్తుందని అన్నారు ప్రస్తుతం ఇటీవల భారీ వర్షాలకు కారణంగా గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి పనులులేక ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు గత మూడు నెలల నుండి కూలీ డబ్బులు చెలించక పోవడంతో కూలీల పరిస్థితి పూట గడవని స్థితిలో పడిందని ఆవేదన చెందారు కనీసం పండగ వరకైనా డబ్బులు చెల్లిస్తే తప్పా పండగ జరుపుకొనే పరిస్థితి లేదని అన్నారు ఇప్పటికైన అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లి పెండింగ్ డబ్బులు వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు లేదంటే ప్రభుత్వం కార్యాలయాల ముందు దీక్షలకు కూర్చుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో సీనియర్ మేట్ల సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్ వీవిధ గ్రామాల కూలీలు గాజుల పర్శరాములు వెంకటయ్య శాంతమ్మ కలవతమ్మ జాఫర్ తీర్పతమ్మ తదితరులు పాల్గొన్నారు

## సమస్య పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### - ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ. టి.శ్రీనివాసరావు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ. టి.శ్రీనివాసరావు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 16 పిర్యాదులను స్వయంగా స్వీకరించి సంబంధిత పోలీస్ అధికారులకు చరవాణీ ద్వారా అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో 16 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్నవించుకున్న వారిలో భూ సమస్యలు-3, కుటుంబ తగాదాలకు సంబంధించి-4, గొడవలు పడటం కు సంబంధించి- 3, ప్లాట్ సంబంధించి - 1, గవర్నమెంట్ జాబ్ ఇప్పిస్తామని-1, విదేశాలకు పంపుతామని - 1, ఇతర విషయాలపై - 3 ఫిర్యాదులను ప్రజలు జిల్లా ఎస్పీకి అందజేశారు. వారి సమస్యలపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతి ఒక్క సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని, గ్రీవెన్స్ డే లో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో పొంద పరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీఎస్పీ,సీఐ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నిధికి చేయూత ఇవ్వండి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- విద్యా నిధికి ఐదు లక్షల విరాళం ఇచ్చిన ప్రముఖ న్యాయవాది ప్రతాప్ కుమార్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ నగరంలో అన్ని రంగాల్లో ఉన్న ప్రముఖులు విద్యా నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్ నగరానికి చెందిన ప్రముఖన్యాయవాది ప్రతాప్ కుమార్ విద్యానిధికి 5లక్షల రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే సమక్షంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. విద్యానిధికి విరాళం ఇచ్చిన ప్రముఖ న్యాయవాది ప్రతాప్‌కుమార్‌ను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యానిధికి వచ్చే ప్రతి పైసా కూడా విద్యాభివృద్ధికే ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహబూబ్‌నగర్‌లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి చాలా గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యా నిధికి ఐదు లక్షల రూపాయల విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి అభివృద్ధి పై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. కల్వకుర్తి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిపై సానుకూలంగా స్పందించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు

- 10 గేట్లు పది అడుగుల మేర ఎత్తి దిగువకు వదులుతున్న అధికారులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టు మీదగా శ్రీశైలం జలాసానికి భారీగా వరద నీరు చేరుతుంది దీంతో అధికారులు శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు వదులుతున్నారు. ఇన్ఫ్లో 2,35,809 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 3,39,496 క్యూసెక్కుల నీటిని దిగవన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వదులుతున్నారు. ఈ సందర్భంగా కుడి, ఎడమ, గట్టు కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత : కేసు నమోదు




**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్తాపూర్ గ్రామంలో అక్రమ రవాణాకు సిద్ధం చేసిన 2 క్వింటాళ్లు 45 కిలోల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై వి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఎరుకలి వెంకటేష్ మరియు ఎరుకలి హరీష్ రేషన్ బియ్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఉంచగా, పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అనంతరం డిటి పంచనామా చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ, ఊట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జిల్లా ఆసుపత్రిలో... మళ్లీ విచారణ

- 3 గంటలపాటు జిల్లా జడ్జి సమగ్ర విచారణ
- నెల రోజుల్లోనే... మూడుసార్లు విచారణ
- వరుస వివాదాల్లో జిల్లా ఆసుపత్రి
- సీసీ కెమెరాలు, వరుస చోరీలు, కిడ్నాప్‌లు, భద్రతా వైఫల్యాలపై ఆరా
- పోస్టుమార్టం లేకుండానే మృతదేహాల తరలింపులి
- ఎన్నిసార్లు విచారించిన మారని ఆసుపత్రి సిబ్బంది, ఎస్పీఎఫ్ పని తీరులి
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వరుసచోరీలు... కిడ్నాప్‌లు.... పోస్టుమార్టం లేకుండానే మృతదేహాల తరలింపు....ఆపై మృతుడి బంధువులను సివిల్ పోలీసులు వాళ్ల ఇంటికి వెళ్లి మరి బతిమాలి ఆసుపత్రికి తీసుకువచ్చి... తిరిగి పోస్టుమార్టం చేసిన సంఘటనలు కోకొల్లలు.... చివరికి డ్యూటీ డాక్టర్ల డబ్బులు సైతం కొల్లగొట్టిన సంఘటనలతో మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వరస వివాదాలకు నిలయంగా మారింది. ఈ వరస సంఘటనల నేపథ్యంలోనే సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో గత నెల రోజుల్లోనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మూడుసార్లు విచారణ కొనసాగడం గమనార్హం. ఈ మొత్తం వ్యవహారంపై రెండు పర్యాయాలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ డి. ఇందిరా విచారణ చేపట్టగా, ఒకసారి ఎస్పీఎఫ్ భద్రతా విభాగానికి చెందిన ఉన్నతాధికారి రత్నాకర్ రావు మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి వచ్చి రహస్యంగా విచారణ జరపడం గమనారం.

***3 గంటలపాటు జిల్లా జడ్జి సమగ్ర విచారణ***

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ డి. ఇందిరా సోమవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి విచారణ చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల నుండి మధ్యాహ్నం నాలుగున్నర గంటల వరకు దాదాపు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సమగ్ర విచారణ చేశారు. ఆసుపత్రిలోని ఎంసిఎచ్ తో పాటు పలు వార్డులని తనిఖీ చేసిన జిల్లా న్యాయమూర్తి రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

**ఎస్పీఎఫ్, సాయి సెక్యూరిటీ సిబ్బందితో స్టేట్మెంట్ రికార్డ్**

ఇదిలా ఉంటే జిల్లా ఆసుపత్రిలో గత కొంతకాలంగా భద్రత వైఫల్యాల నేపథ్యంలో జిల్లా ఆస్పత్రిలోని ఎస్పీఎఫ్ ఏఎస్ఐ ప్రసాద్ తో పాటు సాయి సెక్యూరిటీ సిబ్బంది ఇంచార్జ్ నుండి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ డి. ఇందిరా సోమవారం మధ్యాహ్నం స్టేట్మెంట్లు రికార్డు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు శిరీష, జరీనాలతో పాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నిసార్లు విచారించిన మారని పనితీరు**

ఇదిలా ఉంటే ఎన్నిసార్లు విచారణలు జరిగిన ఆసుపత్రి సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది పనితీరులో మార్పు రావడంలేదని, వరుస దొంగతనాలకు, కిడ్నాప్లకు, పోస్టుమార్టం లేకుండా మృతదేహాలు తరలింపు అంశాలపై ఆసుపత్రి సిబ్బంది, ఎస్పీఎఫ్ పోలీసుల నిర్లక్ష్యమే కారణమని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఈ సంఘటనల అన్నింటిపై జిల్లా న్యాయమూర్తితో పాటు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# యూరియా పంపిణీలో రైతు కాలుకు తీవ్ర గాయాలు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో యూరియా పంపిణిలో గందర గోళం నెలకొంది. ఒకే సెంటర్ రైతు వేదిక దగ్గర ఉచిత వేరుశనగ విత్తనాలు అదేవిధంగా యూరియా పంపిణీ చేయండంతో రైతులు పెద్ద ఎత్తున రావడంతో తోపులాట చోటుచేసుకుంది. కనీసం ప్రోటక్షన్ కూడా లేకుండ రైతులకు ఇష్టమొచ్చినట్లు టోకెన్‌లు ఇవ్వండంతో నర్సాపూర్ గ్రామానికి చెందిన రైతు కావాలి వెంకటప్ప తోపులాటలో కాలు విరిగిపోయింది. దీంతో అది గమనించిన స్థానిక రైతులు నారాయణ పేట ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారులదే తప్పిదం అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత వేరుశనగ విషయంలో అధికారులు ఇష్టమొచ్చినట్లు ఆదివారం సెలవు దినం అని కూడా చూడకుండా బడా నాయకులకు పెద్ద మొత్తంలో ముట్టజెప్పినట్లు ఆరోపణలు వెలువెత్తున్నాయి. వేరుశనగ విత్తనాలు మండలానికి ఎన్ని క్వింటాలు వచ్చాయి రైతులను ఎలా ఎంపిక చేశారు అనే వివరాలు బయట పెట్టకుండా గుట్టురట్టుగా పంపిణి చేయడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## టీబీ వ్యాధి గ్రాస్తులకు పౌష్టిక ఆహారం పంపిణి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నారాయణపేటలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతులమీదుగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే జయచంద్ర మోహన్ సమక్షంలో అదేవిధంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వై.మల్లికార్జున్ గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిత్య గౌడ్ కోశాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు 50 పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సత్య ప్రకాశ్ రెడ్డి మరియు శ్రీధర్ ఎస్‌టిఎల్ఎస్, టి.బిక్షపతి డి.పి.ఓ.పాల్గొనడం జరిగింది.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757